జాతీయ దిన పత్రిక

# తొలివెలుగు

మన భాష.. మన పత్రిక..

https://tholivelugu.com/

హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 39 17-2-2026 వెల: రూ.2/- పేజీలు: 06



విలేకరులు కావలెను

తొలివెలుగు జాతీయ దిన పత్రిక మన భాష.. మన పత్రిక..

www.epaper.tholivelugu.com

Contacts

తెలంగాణ

94911 34365

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.




## శబరిమల వివాదంపై విస్తృత ధర్మాసనం

- 9 మంది న్యాయమూర్తులతో ఏర్పాటు
- సీజేఐ సూర్యకాంత్ ధర్మాసనం నిర్ణయం
- ఏప్రిల్ 7 నుంచి 22 దాకా తుది విచారణ
- ముస్లిం, పార్శీ మహిళల సంబంధిత పిటిషన్లపైనా ధర్మాసనం విచారణ

# లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ నయా రికార్డ్.!

- ఫిబ్రవరి 17 నుంచి హైదరాబాద్‌లో ఘన ప్రారంభం
- TechBio Unleashed థీమ్‌తో గ్లోబల్ చర్చలు
- అంతర్జాతీయ నిపుణుల సమక్షంలో కీలక సెషన్లు
- గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్ లక్ష్యం



తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా (దీఅశీూంఋ) 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 17, 18) జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఏడాది



## ఉత్కంఠగా కరీంనగర్ మేయర్ ఎన్నిక..

- హోటల్లో సమావేశమైన బండి సంజయ్
- కార్పొరేషన్ ఎన్నికల్లో 66కు గాను 30 స్థానాలు గెలుచుకున్న బీజేపీ
- మజ్లిస్, బీఆర్ఎస్, స్వతంత్రులతో కలిపి మేయర్ పీఠం కోసం కాంగ్రెస్ ప్రయత్నాలు
- తాము తటస్థంగా ఉంటామని బీఆర్ఎస్ ప్రకటన



## ఘనంగా ప్రారంభమైన ఇండియా ఏఐ ఎక్స్‌పో!

- ప్రారంభించిన ప్రధాని మోదీ
- పారిశ్రామిక, ఏఐ ప్రముఖుల రాక
- ఏఐ ప్రభావంపై విస్తృత చర్చలు
- సమస్యల పరిష్కారాలపై దృష్టి
- ఐదు రోజుల పాటు ఎక్స్‌పో
- పాల్గొననున్న దేశాధినేతలు

న్యూఢిల్లీ: ఎప్పుడెప్పుడా అని అంతా ఆసక్తిగా ఎదురు చూసిన ప్రపంచ స్థాయి కృత్రిమ మేధ సదస్సు 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఢిల్లీలోని భారత మండపంలో సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ సదస్సును లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పలు కంపెనీలు, స్టార్టప్‌లు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన కలియదిరిగారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులతో మాటలు కలిపారు. వారి పరిశోధనలు తదితరాలను గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి 20వ తేదీ దాకా జరిగే ఈ ఐదు రోజుల సదస్సులో 600కు పైగా భారీ స్థాయి స్టార్టప్‌లు పాలుపంచుకోనున్నాయి. వాటితో పాటు 13 దేశాలకు చెందిన ఏఐ పెవీలియన్లు తమ ప్రత్యేకతను చాటేందుకు సిద్ధమయ్యాయి.

2లో

# "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?

## అంటూ చంద్రబాబును ఆత్మీయంగా పలకరించిన బిల్ గేట్స్





- అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంపై చర్చించామని వివరణ
- అమరావతి సచివాలయంలో నా విజన్‌ను ఆయనకు వివరించానన్న చంద్రబాబు
- ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తామని ఉద్ఘాటన
- అమరావతి పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు ఆత్మీయ స్వాగతం
- ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించి టెక్నాలజీ వినియోగంపై గేట్స్ ప్రశంసలు
- స్వర్ణాంధ్ర విజన్ 2047పై ప్రజెంటేషన్.. కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చ

1997 నాటి తమ స్నేహాన్ని, హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ ఏర్పాటును గుర్తు చేసుకున్న వైనం

"హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?" అంటూ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆత్మీయంగా పలకరించారు. ఇద్దరు పాత మిత్రుల కలయికతో అమరావతి సచివాలయంలో సోమవారం సందడి వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యంపై చర్చించేందుకు రాష్ట్ర పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన స్వాగతం పలికారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ స్నేహపూర్వకంగా ముందుకు వచ్చి ఆయన్ను పలకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయం చేరుకున్న బిల్ గేట్స్‌కు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్‌లతో పాటు కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘనంగా స్వాగతం పలికారు. సచివాలయానికి చేరుకున్న అనంతరం చంద్రబాబు తన మంత్రివర్గ సహచరులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు. సమావేశానికి ముందు సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించారు.

- మిగతా 2వ పేజీలో



2లో

### ప్రజల నమ్మకమే గెలిచింది..

## మధిరను మోడల్ సిటీగా మారుస్తాం..

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం
- 9095 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ఆధిపత్యం
- ఖమ్మం జిల్లాలో ఏకపక్ష గెలుపు
- మధిరను మోడల్ సిటీగా తీర్చిదిద్దే లక్ష్యం : భట్టి



## అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు

- సంక్రాంతి సంబరాల పేరుతో లక్కీడ్రా నిర్వహించిన కేసు
- అంబటికి బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరిన న్యాయవాది పొన్నవోలు
- పూర్తి స్థాయి విచారణ కోసం కస్టడీ అవసరమన్న పోలీసుల తరపు న్యాయవాది

## మెత్తబడ్డ ఇరాన్



- అమెరికాతో అణు ఒప్పందానికి గ్రీన్‌సిగ్నల్!
- స్విట్జర్లాండ్‌లో వెళ్లిన ఇరాన్ విదేశాంగ మంత్రి



మిగతా 2లో

## 2014 నుంచి దేశంలో స్వర్ణయుగం నడుస్తోంది

- ఢిల్లీ పోలీసులు 79వ వ్యవస్థాపక దినోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన అమిత్ షా

2014 నుంచి 2026 వరకు దేశ అంతర్గత భద్రతకు స్వర్ణయుగంగా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఢిల్లీ పోలీసులు 79వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

## ఢిల్లీలో ఏవియేషన్ సంస్థను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- ఢిల్లీలో చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్‌ను ప్రారంభించిన నారా లోకేశ్
- తన అట్లాంటా పర్యటనలో ఈ సంస్థ ఏర్పాటు ఆలోచన వచ్చినట్లు వెల్లడి
- దేశ విమానయాన రంగానికి నైపుణ్యవంతులను అందించడమే లక్ష్యం
- యువ పైలట్ క్యాడెట్లతో ముచ్చటించిన మంత్రి లోకేశ్

## ఉత్కంఠగా కరీంనగర్ మేయర్ ఎన్నిక..

మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఈ రోజు మేయర్, ఛైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా పార్టీలకు స్పష్టమైన మెజార్టీ వచ్చిన చోట ఎన్నిక సాఫీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. హంగ్ ఏర్పడిన చోట మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను దక్కించుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. చిత్రవిచిత్రమైన పొత్తులు కుదుర్చుకుంటున్నాయి. ఏడు కార్పొరేషన్‌లలో కరీంనగర్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ 66 స్థానాలకు గాను బీజేపీ 30, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, మజ్లిస్ 3, ఇతరులు 10 మంది కార్పొరేటర్లుగా గెలిచారు. కార్పొరేషన్‌లో ఎక్స్‌అఫీషియోతో కలిపి సభ్యుల సంఖ్య 69కి చేరగా, మేయర్ పదవికి 35 మంది మద్దతు అవసరం. ఎన్నికల అనంతరం బీజేపీలో కొందరు కార్పొరేటర్లు చేరడంతో, బీజేపీ బలం 34 వరకు చేరుకుంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎక్స్ అఫీషియో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది. అయితే 14 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ కూడా మజ్లిస్, స్వతంత్రులు, బీఆర్ఎస్ పార్టీతో కలిసి మేయర్ పదవిని దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. అయితే, బీఆర్ఎస్ మద్దతు తీసుకోకూడదని పార్టీ రాష్ట్రస్థాయి నేతల నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇలాంటి తరుణంలో బీఆర్ఎస్ కూడా కీలక ప్రకటన చేసింది. మేయర్ ఎన్నికల్లో తాము తటస్థంగా ఉంటామని ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 9 మంది తటస్థంగా ఉంటే, ఓటింగ్‌లో పాల్గొనే సభ్యుల సంఖ్య 59కి తగ్గి, మేజిక్ ఫిగర్ 30గా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా, బండి సంజయ్ కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో పార్టీకి చెందిన కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. మేయర్ ఎన్నిక సమయంలో ఎలా వ్యవహరించాలో ఆయన సూచనలు చేశారు. సమావేశం అనంతరం కార్పొరేటర్లతో కలిపి ఆయన కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకోనున్నారు.

## అంబటి రాంబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై తీర్పు

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు పోలీస్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్లపై గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును 18వ తేదీకి రిజర్వ్ చేసింది.

ఈ కేసు 2023 సంక్రాంతి సంబరాల పేరుతో నిర్వహించిన లక్కీ డ్రా వ్యవహారానికి సంబంధించినది. అంబటి రాంబాబు తరఫున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. తీవ్ర నేరాలు, జీవితఖైదు శిక్షలు పడే కేసుల్లోనే బెయిల్ నిరాకరించాలని ఈ సందర్భంగా పొన్నవోలు అన్నారు. ఏడేళ్లలోపు శిక్ష పడే కేసుల్లో రిమాండ్ అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో రెండేళ్లలోపు శిక్ష విధించే సెక్షన్లు మాత్రమే ఉన్నాయి కాబట్టి కస్టడీ అవసరం లేదని... బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు.

## ప్రజల నమ్మకమే గెలిచింది..

## మధిరను మోడల్ సిటీగా మారుస్తాం..

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇందుకోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన , ఉద్యోగాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 'డెవలప్మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. "నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్" (రాజకీయాలు పక్కనపెట్టి కేవలం అభివృద్ధి) అనే నినాదంతో ముందుకు సాగుతామని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## 2014 నుంచి దేశంలో స్వర్ణయుగం నడుస్తోంది

ఈ కార్యక్రమానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "2014కి ముందు 3-4 దశాబ్దాలుగా మూడు సమస్యలు మన అంతర్గత భద్రతకు తీవ్రమైన సవాలుగా నిలిచాయి. కాశ్మీర్ ప్రాంతం, మొత్తం ఈశాన్య ప్రాంతం. పదకొండు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు. అయితే ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్, ఈశాన్య, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో హింసను 80 శాతం తగ్గించడంలో మేము విజయం సాధించామని మీకు తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను. 2026 మార్చి 31 నాటికి మొత్తం దేశాన్ని మావోయిస్టు హింస నుంచి విముక్తి చేయడంలో విజయం సాధిస్తామని నేను దేశ ప్రజలకు భరోసా ఇవ్వాలనుకుంటున్నాను.." అని అమిత్ అన్నారు. ఈ సందర్భంగా పోలీసులు కవాతును నిర్వహించారు. ఢిల్లీ పోలీసుల అత్యుత్తమ మార్చింగ్ బృందం, నాఔూ బృందం, డాగ్ స్క్వాడ్, బ్యాండ్ బృందం, మోటార్ సైకిల్ రైడర్లు, నాజ= యూనిట్లు, అనేక ఇతర ప్రత్యేక బృందాలు సమన్వయంతో కూడిన మార్చ్ పాస్ట్‌ను ప్రదర్శించాయి. ఈ కార్యక్రమాన్ని అమిత్ షా వీక్షించారు.

# లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ నయా రికార్డ్.!

తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా (దీఅశీూంఱ) 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు (ఫిబ్రవరి 17, 18) జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్



ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, అమ్జెన్ (ఖూూ) చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్స్ట్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ & డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్-క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్. ఆర్ & డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్ఠులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు (జు×ష్ట్రఱఎఱశీం) ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.

## ఘనంగా ప్రారంభమైన ఇండియా ఏఐ ఎక్స్‌పో!

గ్లోబల్ సౌత్‌లో తొలిసారిగా జరుగుతున్న ఈ సదస్సులో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లులా డసిల్వాతో పాటు 20 మందికి పైగా దేశాధినేతలు, 60కి పైగా దేశాల నుంచి మంత్రులు పాల్గొంటున్నారు. అంతేగాక గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌తో పాటు పలు ఏఐ దిగ్గజ కంపెనీలకు చెందిన 40 మందికి పైగా సీఈఓలు కూడా హాజరై ఈ రంగంలో విస్తరణకు అమలు చేయదలచిన ప్రణాళికలు తదితరాలను ఆహూతులతో పంచుకోనున్నారు. 19వ తేదీన సదస్సును ఉద్దేశించి మోదీ ప్రసంగించనున్నారు. అదే తేదీన మాక్రాన్ కూడా సదస్సులో పాల్గొంటున్నారు. భారత్‌కే గాక ప్రపంచమంతటికీ పలు రంగాలకు సంబంధించిన కీలక సవాళ్లకు ఈ సదస్సు సమర్థమైన పరిష్కారాలు చూపగలదని ప్రధాని విశ్వాసం వెలిబుచ్చారు. ఇన్నొవేటర్లు, పరిశోధకులు, టెక్ ఔత్సాహికుల నడుమ గడపడం ఎనలేని ఆనందాన్ని ఇచ్చినట్టు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "ఇండియా ఏఐ ఎక్స్‌పోను ప్రారంభించా. ఇంతటి కీలకమైన సదస్సుకు భారత్ ఆతిథ్యమిస్తుండటం హర్షణీయం"అన్నారు. 'గ్లోబల్ ఏఐ గవర్నెన్స్'కు ఈ సదస్సు స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందజేస్తుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. అంతకుముందు వేదిక వద్ద జియో ఏఐ ఎకో సిస్టమ్స్ స్టాల్‌ను ప్రధాని ఆసక్తిగా పరిశీలించారు. ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోకు కేంద్రం భారీస్థాయిలో ఏర్పాట్లు చేసింది. భారత్ మండపంలో 10 వేదికల్లో 70 వేల చదరపు మీటర్లకు పైగా విస్తరించిన ప్రాంతంలో స్టాళ్లు, స్టార్టప్‌లు, ఏఐ వేదికలు కనువిందు చేస్తున్నాయి. సోమవారం ఉదయానికే భారీ సంఖ్యలో తరలివచ్చిన పలు ప్రఖ్యాత ఏఐ సంస్థల సీఈఓలు, పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు తదితరులతో వేదికతో పాటు పరిసరాల్లోని హాల్లన్నీ నిండిపోయాయి. వారంతా బృందాలుగా ఏర్పడి పలు రంగాల్లో ఏఐ ప్రభావం, దాని మంచిచెడులను గురించి చర్చోపచర్చల్లో మునిగితేలారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు ప్రపంచ స్థాయి దిగ్గజ ఏఐ సంస్థలు, స్టార్టప్లు, విద్యా సంస్థలు, పరిశోధన సంస్థలు, పలు దేశాలకు చెందిన ప్రఖ్యాత ప్రభుత్వ రంగ సంస్థలు ఒకే వేదికపైకి వచ్చి పరస్పరం అనుభవాలు, అభిప్రాయాలను పంచుకోనున్నాయి. ఏఐ దెబ్బకు పలు రంగాల్లో భారీగా కొనసాగుతున్న కొలువుల కోత మొదలుకుని బాలల భద్రత దాకా భిన్నమైన అంశాలు, సమస్యలపై చర్చలు, పరిష్కార మార్గాల అన్వేషణకు సదస్సు వేదిక కానుంది. 13కు పైగా దేశాలు ఇప్పటికే మండపంలో ప్రత్యేక పెవీలియన్లు ఏర్పాటు చేశాయి.

## మెత్తబడ్డ ఇరాన్

అమెరికా-ఇరాన్ మధ్య ఓ రేంజ్‌లో ఉద్రిక్తతలు తలెత్తాయి. ఏ క్షణంలోనైనా ఇరాన్‌పై అమెరికా దాడి చేయొచ్చని వార్తలు వచ్చాయి. అణు ఒప్పందం చేసుకోకపోతే దాడులు జరుగుతాయని ట్రంప్ పదే పదే వార్నింగ్‌లు ఇస్తూ వచ్చారు. అయితే తొలుత ఇరాన్ మొండికేసింది. ఇప్పుడు ఏమైందో.. ఏమో తెలియదు గానీ మెత్తబడినట్లుగా తెలుస్తోంది. అమెరికాతో అణు చర్చలకు సిద్ధమని ఇరాన్ సంకేతం ఇచ్చింది. దీంతో ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చి స్విట్జర్లాండ్‌లోని జెనీవాకు వెళ్లారు. మంత్రితో పాటు ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం వెళ్లింది. అణు ఒప్పందంపై అమెరికాతో కీలక చర్చలు జరగనున్నాయి. ఇప్పటికే తొలి దశ చర్చలు ఒమన్‌లోని మస్కట్‌లో గతవారం జరిగాయి. గత డిసెంబర్ 28 నుంచి ఇరాన్‌లో ఉద్రిక్తతలు జరుగుతున్నాయి. ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు జరిగాయి. దీంతో 30 వేల మంది నిరసనకారులు చనిపోయారు. ఈ నేపథ్యంలో హత్యలు ఆగకపోతే దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఇక తాజాగా అణు ఒప్పందం చేసుకోకపోతే కచ్చితంగా చేస్తామని బెదిరించారు.

## శబరిమల వివాదంపై విస్తృత ధర్మాసనం

న్యూఢిల్లీ: శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశానికి సంబంధించిన వివాదంపై 9 మంది న్యాయమూర్తులతో కూడిన విస్తృత రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరపనుంది. శబరిమల ఆలయంలో అన్ని వయసుల మహిళలకూ ప్రవేశం కలిగిస్తూ ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 2018లో తీర్పు వెలువరించడం తెలిసిందే. దాన్ని సవాలు చేస్తూ దాఖలైన 67 పిటిషన్లపై విస్తృత ధర్మాసనం తుది విచారణ జరపనుంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీ ధర్మాసనం సోమవారం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తుది విచారణకు ఏప్రిల్ 7 నుంచి 22 దాకా రెండు వారాల సమయం కేటాయిస్తున్నట్టు వెల్లడించింది. 2018 నాటి తీర్పును వ్యతిరేకించే పక్షాల వాదనలను ఏప్రిల్ 7 నుంచి 9 వరకు ధర్మాసనం ఆలకించనుంది. ఆ తీర్పును సమర్థించే పక్షాలు ఏప్రిల్ 14 నుంచి 16 దాకా వాదనలు వినిపిస్తాయి. ఏప్రిల్ 22 నాటికి విచారణను ధర్మాసనం పూర్తి చేయనుంది. మహిళల మతపరమైన స్వేచ్ఛ, ప్రార్థన స్థలాల్లో వారిపై వివక్షకు సంబంధించి ఇప్పటికే దాఖలైన పలు ఇతర పిటిషన్లను కూడా శబరిమల పిటిషన్లతో పాటే విచారిస్తుంది. మసీదులు, దర్గాల్లోకి మహిళల ప్రవేశంపై నిషేధం, పార్శీయేతర పురుషులను పెళ్లాడే పార్శీ మహిళలకు అగ్ని దేవాలయాల్లోకి ప్రవేశంపై నిషేధం, దావూదీ బోహ్రా సామాజిక వర్గంలో మహిళల్లో అంగవిచ్ఛిత్తి ఆచారం తదితరాలు వీటిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా మతాల్లో మహిళలకు మతపరమైన స్వేచ్ఛ, ప్రార్థన స్థలాల్లో వారి ప్రవేశంపై నిషేధం తదితరాలకు సంబంధించిన అంశాలపై కూడా ధర్మాసనం కూలంకషంగా విచారణ జరపనుంది. "ఈ అంశాలకు సంబంధించి ధర్మాసనం లోతుగా విచారణ జరిపి పూర్తి న్యాయం చేకూరుస్తుంది. ఆ మేరకు వాటిపై న్యాయపరంగా ఒక సమగ్ర విధానాన్ని రూపొందిస్తుంది"అని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ప్రార్థన స్థలాల నిర్వాహకులు తమ అభిప్రాయాలు, వాదనలతో మార్చి 14 లోపు లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని ఆదేశించింది.

## ఢిల్లీలో ఏవియేషన్ సంస్థను ప్రారంభించిన మంత్రి నారా

ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ దేశ రాజధాని ఢిల్లీలో 'చార్లీ ఫాక్స్‌ట్రాట్ ఏవియేషన్ సర్వీసెస్' అనే సంస్థను ప్రారంభించారు. సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్న ఆయన ఈ సంస్థ కార్యకలాపాలను లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగానికి ప్రపంచ స్థాయి నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను అందించడమే లక్ష్యంగా ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో తాను అమెరికాలోని అట్లాంటాలో పర్యటించినప్పుడు ఈ ఏవియేషన్ సర్వీసెస్ సంస్థ ఏర్పాటు ఆలోచన వచ్చిందని, అది ఇప్పుడు కార్యరూపం దాల్చిందని లోకేశ్ వివరించారు. దేశ ఏవియేషన్ రంగం ఎదుగుదలకు అవసరమైన ప్రతిభావంతులను అందించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం, ఢిల్లీ విమానాశ్రయం నేపథ్యంలో యువ పైలట్ క్యాడెట్లతో నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో పాల్గొన్నట్లు లోకేశ్ తెలిపారు. యువ క్యాడెట్లతో ముచ్చటించడం భారత విమానయాన రంగ భవిష్యత్తుకు అద్దం పట్టిందని, వారితో సంభాషణ అద్భుతమైన అనుభూతినిచ్చిందని ఆయన తన సంతోషాన్ని పంచుకున్నారు.

# "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్ వంటి వినూత్న విధానాల ద్వారా పౌర సేవలను వేగంగా అందిస్తున్న తీరును చంద్రబాబు ఆయనకు వివరించారు. ముఖ్యంగా, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భూ రికార్డులను భద్రపరచడం, ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియ అద్భుతంగా ఉన్నాయని బిల్ గేట్స్ ప్రశంసించారు.దతమ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లా కుప్పంలో నడుస్తున్న 'సంజీవని' ప్రాజెక్టు పనితీరును అడిగి తెలుసుకుని, "దట్స్ నైస్" అంటూ అభినందించారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మెరుగుపరుస్తున్నామని సీఎం చెప్పగా, "గ్రేట్" అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికలో 30 శాతం పచ్చదనం, జల వనరులకు కేటాయించడం బాగుందని, ఇది "గ్రేట్ వర్క్" అని కొనియాడారు. అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'స్వర్ణాంధ్ర విజన్ 2047'పై బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇచ్చారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసినప్పటి నుంచి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, ఆయన సహకారంతో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు జరిగిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు. "నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలిచింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో సంపద సృష్టి జరగాల్సి ఉంది. బిల్ గేట్స్ సహకారంతో వ్యవసాయం, ప్రజారోగ్యం, టెక్నాలజీ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తాం" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లు వంటి నగరాలను అభివృద్ధి చేసే ప్రణాళికలను వివరించారు. విద్య, వైద్య రంగాల్లో సాంకేతికతను జోడించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. బిల్ గేట్స్ పర్యటన చారిత్రాత్మకమని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని సీఎం అన్నారు.





## రాచకొండ ఇక 'తెలంగాణ అరకు'

- రాచకొండ అభివృద్ధికి రూ. కోటి ప్రకటన
- అండగా ఉంటాం.. అండగా నిలుస్తాం: ఇరుగదిండ్ల భాస్కర్

**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 16 (తొలివెలుగు) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చారిత్రక రాచకొండ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చి ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ ప్రకటించారు. రాచకొండ అభివృద్ధి పనుల ప్రారంభానికి ప్రాథమికంగా రూ. కోటి నిధులను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాచప్ప సమితి ఆహ్వానం మేరకు ఆదివారం రాచకొండలో పర్యటించిన భాస్కర్, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్నప్పటికీ రాచకొండ ప్రాంతం కనీస మౌలిక వసతులు లేక అభివృద్ధిలో వెనుకబడి ఉండడం విచారకరమన్నారు. వేల ఎకరాల భూమి అందుబాటులో ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు జరగకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాచకొండ ప్రకృతి సౌందర్యం 'అరకు' లోయను తలపిస్తోందని పేర్కొన్నారు. సరైన ప్రణాళికతో అభివృద్ధి చేస్తే రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారే సామర్థ్యం ఈ ప్రాంతానికి ఉందన్నారు. ఎటువంటి స్వలాభాపేక్ష లేకుండా కేవలం ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా నిస్వార్థంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. రాచకొండను అన్ని విధాలా అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించేలా రహదారులు, త్రాగునీరు, విశ్రాంతి గృహాలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ప్రారంభ దశలో రూ. కోటి నిధులతో పనులు మొదలుపెట్టి, అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని నిధులు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరుగదిండ్ల భాస్కర్ హామీ ఇచ్చారు.



## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం: కలెక్టర్ హనుమంతరావు

- ఎన్నికల సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు
- సిబ్బంది అంకితభావం వల్లే ఎన్నికలు సజావుగా సాగాయి
- 6 మున్సిపాలిటీల్లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 16 (తొలివెలుగు) :** జిల్లాలో నిర్వహించిన ఆరు మున్సిపాలిటీల రెండవ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను క్రమశిక్షణతో, నిబద్ధతతో, అంకితభావంతో నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల సిబ్బంది చేసిన సేవలు అమూల్యమని వెల్లడించారు. సిబ్బంది అంకితభావం వల్లే జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి బాధ్యతలను అదే నిబద్ధతతో విజయవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఎన్నికల ప్రక్రియ విజయవంతానికి సహకరించిన ప్రతి అధికారికి, సిబ్బందికి మరోసారి అభినందనలు తెలిపారు.

## మహిళా కానిస్టేబుల్‌పై ఇద్దరు మహిళల దాడి


**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**గండిపేట(తొలివెలుగు):** కేసు విషయంలో దర్యాప్తు చేసేందుకు వెళ్లిన మహిళా కానిస్టేబుల్‌పై దాడి చేసిన ఇద్దరు మహిళలపై రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం బుద్వేల్‌లో ఒకే బస్తీకి చెందిన శరణ్య, సంగీతలు స్థానికంగా గోడవపడుతుండడంతో స్థానికులు 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న మహిళా కానిస్టేబుల్‌తో పాటు మరో కానిస్టేబుల్ ట్యాబ్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ సమయంలో ఇద్దరు మహిళలు వారిపై దాడి చేసి ట్యాబ్‌ను పగలగొట్టారు. ఈ ఘటననంతా స్థానికులు తమ మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించారు. పక్కనే ఇల్లు నిర్మాణం చేస్తున్న వారు ఈ స్థలంలోకి జరిగారని అడగడంతో ఒక్కసారిగా మాటల యుద్ధంతో పాటు గోడవ జరిగినట్లు తెలుస్తుంద. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## బీసీలకు రాజకీయ ప్రాధాన్యం రాహుల్ ఆలోచనల ఆచరణ




- బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం
- మునుగోడులో సామాజిక న్యాయానికి కట్టుబాటు: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, ఫిబ్రవరి 16 (తొలివెలుగు):** బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలన్న రాహుల్ గాంధీ ఆలోచనలను మునుగోడు నియోజకవర్గంలో ఆచరణలో చూపించామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను బీసీ వర్గాలకు కేటాయించడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ విధానానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. చైర్మన్‌గా మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్‌గా గోశిక వినయ్ (పద్మశాలి)లను కౌన్సిల్ సభ్యుల ఏకాభిప్రాయంతో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. గౌడ్, పద్మశాలి వర్గాల ప్రాబల్యం దృష్ట్యా మెజార్టీ అభిప్రాయం మేరకు యువ నాయకత్వానికి అవకాశం కల్పించామని తెలిపారు. ఈ నిర్ణయాన్ని రెడ్డి సామాజిక వర్గం అపార్థం చేసుకోవద్దని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన బత్తుల వాణి విప్లవ్ కూడా చైర్మన్ పదవికి అర్హులేనని పేర్కొన్నారు. మొగుదాల రమేష్ గత రెండు దశాబ్దాలుగా పార్టీకి నిబద్ధతతో పనిచేశారని, కొన్ని సందర్భాల్లో టికెట్ కోల్పోయినా వెనకడుగు వేయలేదని తెలిపారు. అందుకే ఈసారి చైర్మన్ బాధ్యతలు అప్పగించామని వివరించారు. చౌటుప్పల్ హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో పరిశ్రమలు పెరుగుతున్నాయని, రానున్న రోజుల్లో జనాభా మరింత పెరిగే అవకాశముందని ఎమ్మెల్యే అంచనా వేశారు. ఆ పెరుగుదలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. 17వ వార్డు ఏకగ్రీవం విషయంలో డబ్బుల ప్రస్తావన లేదని, కో-ఆప్షన్ ఇస్తానన్న హామీతో గంగరాములు నామినేషన్ ఉపసంహరించుకున్నారని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను ఖండిస్తూ ప్రజలు వాస్తవాలను గుర్తించాలని ఎమ్మెల్యే కోరారు. మునుగోడు నియోజకవర్గంలో బీసీలకు ప్రాధాన్యం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.





## చౌటుప్పల్‌లో చైర్మన్ ఎన్నికలో ఉద్రిక్తత



- హామీ ఇచ్చి మాట తప్పారని బత్తుల వాణి ఆరోపణ
- ఎమ్మెల్యేపై నిరసనడ పోలీసుల జోక్యంతో శాంతి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16 (తొలివెలుగు):** చౌటుప్పల్ పురపాలక సంస్థ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. 13వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బత్తుల వాణి తనకు మొదట పుర చైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చి, అనంతరం మాట తప్పారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. తనకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ వాణి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనను మోసం చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. హామీ నిలబెట్టాలని డిమాండ్ చేస్తూ అనుచరులు, మద్దతుదారులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. కొంతసేపు నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించడంతో ఎన్నికల శిబిరం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం అధికారులు ఎన్నికల ప్రక్రియను కొనసాగించారు. పురపాలక సంస్థ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించబడ్డాయి. ఈ ఘటనతో చౌటుప్పల్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.








## స్వయం ఉపాధితోనే యువతకు భవిత: ఇరుగదిండ్ల భాస్కర్

- యువతకు అండగా 'ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్'
- స్వయం ఉపాధికి రూ. 50 వేల సాయం
- చౌటుప్పల్‌లో టీ ప్యాలెస్ ప్రారంభం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16 (తొలివెలుగు):** యువత కేవలం ఉద్యోగాల వేటలోనే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థికంగా స్థిరపడాలని ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'టీ ప్యాలెస్'ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసిన యువకులు మల్లెబోయిన శివశంకర్, కంచర్ల రాజులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. వారికి ప్రోత్సాహకంగా ఫౌండేషన్ తరపున రూ. 50,000 నగదును అందజేశారు. అనంతరం ఇరుగదిండ్ల భాస్కర్ మాట్లాడుతూ.. కష్టపడే తత్వం ఉన్న యువతకు తమ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సొంతంగా వ్యాపారాలు ప్రారంభించే వారికి అవసరమైన సలహాలు, మార్గదర్శకత్వం, సహకారం అందిస్తామని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో పేదలకు అండగా నిలవడమే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానికులు, యువత పాల్గొన్నారు.



## న్యాయవాధి ఖదీర్ హత్య కేసును ఏడుగురి అరెస్టు

**గండిపేట(తొలివెలుగు):** న్యాయవాది ఖదీర్‌ను హత్య చేసిన ఏడుగురు నిందితులను అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సోమవారం సాయంత్రం అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావులు నిందితుల వివరాలను వెల్లడించారు. సులేమాన్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఖదీర్ న్యాయవాధిగా పని చేయడంతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఉన్నాడు. 14 సంవత్సరాల క్రితం తబస్సుం ఫాతిమాను వివాహం చేసుకున్నాడు. ఇటీవల బండ్లగూడ ప్రాంతానికి చెందిన సమీరాబేగంను రెండవ వివాహం చేసుకున్నాడు. విషయాన్ని జీర్ణించుకోలేక సొంత బామ్మర్ధులుగా ఉన్న అనీఫ్, కరీంలు మరో ఐదు మంది స్నేహితులతో కలిసి హత్య చేసేందుకు పథకం పన్నారు. వికేర్ ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్‌లో మహ్మద్ ఖదీర్ ఉన్న విషయాన్ని నిర్ధారించుకున్న తర్వాత కత్తులు, రాడ్లు తీసుకోని వచ్చి విచక్షణ రహితంగా దాడి చేసి పరారైయ్యారు.

జాతీయ దిన పత్రిక
తొలివెలుగు
మన భాష.. మన పత్రిక..





## భువనగిరి మున్సిపల్ చైర్మన్‌గా తంగళ్లపల్లి శ్రీవాణి

- వైస్ చైర్మన్‌గా పోతంశెట్టి మంజుల ఎన్నిక
- అదనపు కలెక్టర్ భాస్కరరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి, ఫిబ్రవరి 16 (తొలివెలుగు):** భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో అదనపు కలెక్టర్ భాస్కరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్‌గా 35వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్‌గా 29వ వార్డు కౌన్సిలర్ పోతంశెట్టి మంజుల వెంకటేష్ ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కౌన్సిలర్ సభ్యుల ప్రమాణ స్వీకారంతో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భువనగిరి పట్టణ ప్రజల అభిప్రాయం మేరకే చైర్మన్ ఎంపిక జరిగిందన్నారు. ఎన్నికైన చైర్మన్ పదవీకాలాన్ని రెండున్నర ఏళ్లకు పరిమితం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.



## ఓం నమః శివాయ నామస్మరణతో బస్మాభిషేకం





**మునుగోడు (తొలివెలుగు):** నల్లగొండ జిల్లాలోనీ అతి ప్రాచీనమైన శివ రామాలయంలో మహాశివరాత్రి వేడుకలు ప్రతి ఏటా పెద్ద ఎత్తున నిర్వహిస్తారు...ఈనెల 14 న తోరణాలంకరణ గణపతి పూజతో ప్రారంభమైన వేడుకలు సోమవారం స్వామి వార్ల పల్లకి సేవతో ముగిశాయి..ఆదివారం మహాశివరాత్రి పురస్కరించుకొని ఉదయం వేకువ జామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభిషేకాలు,అర్చనలు,పూజలు నిర్వహించారు..ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి ఓం నమః శివాయ నామస్మరణతో మార్మోగింది..భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యములో ఏర్పాట్లు చేశారు..మధ్యాహ్నం 4 గంటలకు అలంకరణ సేవ కార్యక్రమం నిర్వహించారు..స్వామి వార్ల కళ్యాణం సందర్భంగా ఆలయ చైర్మెన్ పాల్వాయి చెన్నారెడ్డి ఇంటి నుండి సంప్రదాయంగా పట్టు వస్త్రాలు తీసుకొచ్చారు..ఆలయ ప్రాంగణంలో రాత్రి 9 గంటలకు నిర్వహించిన పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు..ఆలయ కమిటీ సభ్యులు,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు,సాధారణంగా స్వాగతం పలికారు..ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం ఆధ్వర్యములో పార్వతి పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు..జిల్లాలోని పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి కల్యాణం తిలకించారు..శంభో శంకర,ఓం నమః శివాయ నామస్మరణతో ప్రాంగణం మార్మోగింది..కల్యాణములో పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు..కళ్యాణం తదనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి రవి ముదిరాజ్ ల ఆధ్వర్యములో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు..రాత్రి 12 గంటలకు నిర్వహించిన లింగోద్భవం కార్యక్రమంలో భక్తులు,శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి భస్మాభిషేకం నిర్వహించారు..

**బస్మాభిషేకం నిర్వహిస్తున్న సమయములో భక్తులు పునకాలతో ఊగిపోయారు.**

సోమవారం రోజు మధ్యాహ్నం 1 గంటలకు పార్వతి పరమేశ్వరుల పల్లకి సేవ నిర్వహించారు.. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లుయిఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి పాల్గొని ఆలయములో పూజలు నిర్వహించారు..ఆలయములో సర్పంచ్ దంపతులు నిర్మాణం చేపడుతున్న ఆలయ వసతి గృహ నిర్మాణం పరిశీలించి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ గీత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిని అలవరుచుకోవాలి అని,ఆలయ అభివృద్ధికి తోడ్పడాలన్నారు..త్వరలో ఆలయ అభివృద్ధికి నిపుణులతో మాట్లాడి అభివృద్ధికి సహకరిస్తామన్నారు.. ఆలయ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ... శివరామ ఆలయములో ప్రతి ఏటా జరిపే మహా శివరాత్రి ఉత్సవాలకు గ్రామ ప్రజలు సహాయసహకారాలు అందిస్తున్నారని,శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు పాల్గొనడం సంతోష దాయకం అని,వారికి గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు..ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృత్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ మాజీ చైర్మెన్,మాజీ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు,శివ స్వాములు ,వివిధ గ్రామాల ప్రజలు, పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.






చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న మోగుదాల పావని




వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న గోశిక వినయ్ కుమార్ నేత

## చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్‌గా మోగుదాల పావని

- వైస్ చైర్మన్‌గా గోశిక వినయ్ కుమార్ నేత ఎన్నిక
- ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16 (తొలివెలుగు):** చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో ఆర్డీవో శేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్‌గా 9వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్‌గా 11వ వార్డు కౌన్సిలర్ గోశిక వినయ్ కుమార్ నేత ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు పదవీ ప్రమాణ స్వీకారం నిర్వహించగా, కౌన్సిలర్ సభ్యుల ప్రమాణ స్వీకారంతో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. చౌటుప్పల్ పట్టణ ప్రజల అభిప్రాయం మేరకే చైర్మన్ ఎంపిక జరిగిందన్నారు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.




## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి





- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
- వృద్ధుడి గోడు విన్న కలెక్టర్
- ఇంటికి వెళ్లి చికిత్స చేయాలని ఆదేశం
- విధులకు గైర్హాజరైన ఎంపీహెచ్ఏకు షోకాజ్
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**మోటకొండూరు, ఫిబ్రవరి 16 (తొలివెలుగు):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మాటూరు గ్రామంలోని పల్లె దవాఖానాను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రతిరోజూ ఓపికి ఎంతమంది రోగులు వస్తున్నారో ఆరా తీశారు. డాక్టర్‌లు, వైద్య సిబ్బంది హాజరు విషయాన్ని హాజరు రిజిస్టర్ ద్వారా పరిశీలించారు. మాటూరు పల్లె దవాఖానలో అనధికారికంగా విధులకు గైర్హాజరైన ఎంపీహెచ్ఏ విజయరాణికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చిన సోమయ్య అనే వృద్ధుడిని కలెక్టర్ స్వయంగా కలుసుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన భార్యకు జ్వరం వచ్చిందని చెప్పడంతో వెంటనే వైద్య సిబ్బంది వారి ఇంటికి వెళ్లి చికిత్స అందించాలని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులు సమృద్ధిగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని కూడా పరిశీలించారు. డాక్టర్‌లు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తనిఖీలో సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# బిట్‌కాయిన్ సరికొత్త రికార్డ్.. ఆల్‌టైమ్ గరిష్టాలకు చేరిన ధర

అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా.. పెట్టుబడిదారులలో ఆందోళన మొదలైంది. డాలర్ విలువ రోజురోజుకి తగ్గుముఖం పట్టింది. ఈ తరుణంలో బిట్‌కాయిన్ వాల్యూ ఆదివారం ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకొని.. 1,25,000 డాలర్ల మార్కును దాటింది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం ఒక బిట్‌కాయిన్ విలువ సుమారు రూ. 1.08 కోట్లు. ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ విలువ తాజాగా 1,25,689 డాలర్లకు చేరుకుంది. ఆగస్టు 14న నెలకొల్పిన 1,24,514 రికార్డును సైతం.. ఇప్పుడు అధిగమించింది. ప్రస్తుత పరిస్థితులు బిట్‌కాయిన్ విలువను అమాంతం పెంచే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా అమెరికా స్టాక్‌లలో లాభాలు, బిట్‌కాయిన్ లింక్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు పెరిగాయి. ఇటీవల ప్రారంభమైన ప్రభుత్వ షట్‌డౌన్.. డబ్బును సురక్షితమైన ఆస్తులలో పెట్టుబడి పెట్టేలా చేసింది. మార్కెట్ వర్గాలు దీనిని 'డీబేస్‌మెంట్ ట్రేడ్' అని పిలుస్తున్నారు. "ఈక్విటీలు, బంగారం, పోకీమాన్ కార్డుల వంటి సేకరణలతో సహా అనేక ఆస్తులు ఆల్ టైమ్ గరిష్టాలను తాకాయి. డాలర్ విలువ తగ్గడం.. బిట్‌కాయిన్ విలువ పెరగడంలో ఆశ్చర్యం ఏమీ లేదు" అని క్రిప్టో ప్రైమ్ బ్రోకరేజ్ సంస్థ ఫాల్కన్‌ఎక్స్ మార్కెట్ల కో హెడ్ జాషువా లిమ్ అన్నారు.సాధారణంగా అక్టోబర్ నెల బిట్‌కాయిన్‌కు అనుకూలమైనది.. దీనిని "అప్‌టోబర్" అని మార్కెట్ నిపుణులు పిలుచుకుంటారు. గత కొన్నేళ్లుగా బిట్‌కాయిన్ పెరుగుతూనే ఉంది. రానున్న రోజుల్లో మరింత పెరుగుతుందని చెప్పడంలో కూడా ఎలాంటి సందేహం లేదని చెబుతున్నారు.

# లగ్జరీ సౌకర్యాలతో హైదరాబాద్‌లో కొత్త ప్రాజెక్ట్



హైదరబాద్‌లో లగ్జరీ ప్రాపర్టీల మార్కెట్‌లో కొత్త ప్రమాణాలను సృష్టించడమే లక్ష్యంగా కొన్ని ప్రాజెక్ట్‌లు వెలుస్తున్నట్లు మకుటా డెవలపర్స్ ఛైర్మన్ జనార్ధన్ కొంపల్లి అన్నారు. 'మకుటా తరంగ' పేరుతో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో విలాసవంతమైన రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో అత్యంత కీలకమైన ప్రాంతాల్లో ఇలాంటి ప్రాజెక్ట్‌లు ప్రత్యేకంగా నిలుస్తున్నట్లు చెప్పారు. మెట్రో కనెక్టివిటీ, రిటైల్ అవుట్లెట్లు, విద్యా సంస్థలు, ఆధునిక వైద్య సదుపాయాలు ఉన్నందుకు ఇలాంటి ప్రాజెక్ట్‌లకు ఆదరణ పెరుగుతున్నట్లు తెలిపారు. ఇదే అదనుగా ప్రీమియం రెసిడెన్షియల్ మార్కెట్‌లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

## బీమా కమీషన్ తగ్గిపోతోంది.. ఏజెంట్ల ఆందోళన



హైదరాబాద్: అందరికీ బీమాను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో వ్యక్తిగత జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ)ని ప్రభుత్వం సున్నా శాతానికి చేర్చింది. సెప్టెంబరు 22 నుంచి అమల్లోకి వచ్చిన ఈ మార్పుల కారణంగా, బీమా ప్రీమియాలపై సగటున 15–18% భారం తగ్గి, పాలసీదారులకు ప్రయోజనం కలుగుతోంది. ఇదే సమయంలో బీమా సంస్థలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) వెసులుబాటు రద్దయ్యింది. దీంతో తమ లాభాల్లో కొంత వదులుకోవాల్సి వస్తున్నందున, కంపెనీలు ప్రత్యామ్నాయాన్ని ఆలోచిస్తున్నాయి. బీమా సలహాదార్లు, ఏజెంట్లు, కార్పొరేట్ బ్రోకర్లకు ఇచ్చే కమీషన్‌లో కోత విధించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని కంపెనీలు అక్టోబరు 1 నుంచి విక్రయించే రిటెయిల్ పాలసీలపై కమీషన్‌ను 15–18% వరకు తగ్గించాయి. టర్మ్ పాలసీలు, యూనిట్ ఆధారిత బీమా పాలసీలు (యులిప్), యాన్యుటీ పథకాలపైనా ఈ కమీషన్ కోత వర్తింపచేస్తున్నాయి. దీంతో బీమా సలహాదారులు తమ ఆదాయంలో గణనీయమైన కోత పడుతోందని పేర్కొంటున్నారు. జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల ఫెడరేషన్ ఇంటిగ్రేటెడ్ (జీఐఏఎఫ్ఐ) ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తోంది. కమీషన్ తగ్గించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో బీమా పాలసీల విక్రయానికి చిన్న ఏజెంట్లు ఆసక్తి చూపరని, ఇది బీమా విస్తృతికి అవరోధంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. బీమా నియంత్రణ సంస్థ, ఆర్థిక మంత్రిత్వ శాఖను సంప్రదించి, బీమా సంస్థల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చేయాలని కోరుతోంది.

# రూ.10 కోట్ల రోల్స్‌రాయిస్ కంటే రూ.10 లక్షల కారే నయం కదా!



రూ.కోట్లు పెట్టి కొన్న వస్తువులు కూడా కొన్ని సందర్భాల్లో పనికిరాకుండా పోతుంటాయి. సాధారణ సగటు వస్తువులే మేలనిపిస్తాయి. అలాంటి సంఘటనే ఇది. సుమారు రూ.10 కోట్ల ధర ఉండే రోల్స్‌రాయిస్ ) కారు.. వరద నీటిలో చిక్కుకుని ఇక నావల్ల కాదంటూ ముందుకెళ్లకుండా మొరాయిస్తే.. రూ.10 లక్షల లోపుండే మామూలు కార్లు రయ్‌మంటూ దూసుకెళ్లాయి. కోల్‌కతాలో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. నగరంలోని చాలా ప్రాంతాలు నీట మునిగిపోయాయి. రోడ్లపై పెద్ద ఎత్తున వరద నీరు నిలిచి ఉంది. ఈ క్రమంలో ఓ రోల్స్ రాయిస్ కారు ఆ వరద నీటిలో నిలిచిపోయిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో టాటా వాహనంలో ప్రయాణిస్తున్న ఒక వాహనదారుడు రోల్స్ రాయిస్ ఘోస్ట్ కారు వరద నీటిలో ఎలా చిక్కుకుపోయిందో పేర్కొన్నారు. రూ .10 కోట్లకు పైగా విలువైన లగ్జరీ కారు కంటే తన రూ .10 లక్షల టాటా కారే నయం అంటూ ఈ క్లిప్‌లో ఆ వాహనదారుడు వ్యాఖ్యానించారు. ఈ ఘటన దక్షిణ కోల్‌కతాలోని బాలీగంజ్ ప్రాంతంలో చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. వైరల్‌గా మారిన ఈ వీడియోపై పలువురు ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు ప్రతిస్పందించారు. రోల్స్ రాయిస్ లగ్జరీ కారని, నీటితో నిండిన వీధుల్లో నడపడానికి ఉద్దేశించినది కాదని కొందరు వ్యాఖ్యానించగా, కోల్‌కతా నగర రోడ్ల దుస్థితిని మరికొంతమంది ప్రశ్నిస్తూ కామెంట్‌లు పెట్టారు.

## ఇక ఫోకస్ అంతా 6జీపైనే.. 8 నుంచి ఇండియా మొబైల్ కాంగ్రెస్

ఈ నెల 8 నుంచి 11 వరకు న్యూఢిల్లీలో నిర్వహించే ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2025 సదస్సులో ప్రధానంగా 6జీ వ్యవస్థను అభివృద్ధి చేయడం, భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకోవడంపై దృష్టి పెట్టనున్నారు. విశ్వసనీయ భాగస్వామిగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన భారత్, 6జీ వ్యవస్థను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించగలదని డిజిటల్ టెక్నాలజీ ప్లాట్‌ఫాం ఐఎంసీ సీఈవో పి. రామకృష్ణ తెలిపారు. '6జీ వ్యవస్థకు ప్రధానమైన అంశాలను అనుసంధానం చేయగలిగే కీలక ప్లాట్‌ఫాంగా ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఎదుగుతోంది. ఇందులో భారత్‌తో పాటు యూరప్, బ్రిటన్, అమెరికా, జపాన్, దక్షిణ కొరియా తదితర దేశాల నుంచి పరిశ్రమకు చెందిన సీనియర్ నేతలు, నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు' అని ఆయన పేర్కొన్నారు. 6జీ సిపోజియంలో టెక్నాలజీ దిగ్గజాలతో పాటు ఐఐటీ, అంతర్జాతీయ యూనివర్సిటీల్లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల నుంచి విద్యావేత్తలు పాల్గోనున్నారు. 6జీకి సంబంధించిన టెక్నాలజీలు, కృత్రిమ మేథ నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రం క్రమబద్ధీకరణ తదితర అంశాలపై అత్యున్నత స్థాయిలో చర్చలు జరపనున్నట్లు రామకృష్ణ చెప్పారు. 7,000 మంది పైగా గ్లోబల్ ప్రతినిధులు, 800 మంది వక్తలు, 150 దేశాల నుంచి 400 మంది ఎగ్జిబిటర్లు ఇందులో పాల్గొంటారని అంచనా. 6జీ గ్లోబల్ రేసుకు భారత్ సారథ్యం వహించనుందని సెల్యులార్ ఆపరేటర్స్ సమాఖ్య సీవోఏఐ డైరెక్టర్ జనరల్ ఎస్‌పీ కొచ్చర్ తెలిపారు.

# డేటా సెంటర్లకు ఏఐ కళ

## మెట్రో నగరాల్లో భారీ పెట్టుబడి
## ఓపెన్‌ఏఐ కేంద్రం హైదరాబాద్‌కే?




దేశంలో హైఎండ్ కంప్యూటింగ్ సొల్యూషన్స్ (హెచ్‌సీఎస్) విభాగంలో ఓఈఎం (ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మానుఫ్యాక్చరర్) సేవలు అందించే సంస్థ నెట్‌వెబ్ టెక్నాలజీస్‌కు ఎన్విడియా నుంచి రూ,1,734 కోట్ల ఆర్డరు వచ్చింది. ఈ2ఈ నెట్‌వర్క్స్ లిమిటెడ్ అనే మరో సంస్థకు కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ – ఐటీ మంత్రిత్వ శాఖ నుంచి రూ.177 కోట్ల విలువైన జీపీయూ రిసోర్సెస్ ఆర్డరు లభించింది.ఏఐ విభాగంలో ఎంతో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నట్లు, ఏఐ మౌలిక వసతులు మనదేశంలో విస్తరిస్తున్నట్లు స్పష్టం చేయటానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. మనదేశంలో ఏఐ (కృత్రిమ మేధ) కంప్యూటింగ్ సామర్థ్యం విస్తరించేందుకు, ఇండియా ఏఐ మిషన్ కింద సొంత ఏఐ సిస్టమ్స్ ఆవిష్కరించటానికి కృషి జరుగుతోంది. దీనికి ఎన్విడియా నుంచి లభించిన ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుందని నెట్‌వెబ్ టెక్నాలజీస్ అంటోంది.

**'ఎడ్జ్' వెనుకంజ...**

డేటా సెంటర్ల విస్తరణ విషయంలో విశ్లేషకుల అంచనాలు తలకిందులయ్యాయి. క్లౌడ్ సేవల మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుని ఎడ్జ్ డేటా సెంటర్లు ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తాయని అంచనా వేశారు. చిన్న డేటా సెంటర్లను (10 మెగావాట్ల కంటే తక్కువ సామర్థ్యం కలిగినవి) ఎడ్జ్ డేటా సెంటర్లుగా పరిగణిస్తారు. ద్వితీయ శ్రేణి నగరాలతో పాటు చిన్న పట్టణాల్లో సైతం ఎడ్జ్ డేటా సెంటర్లు వస్తాయని భావించారు. విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, తిరుపతి, నిజామాబాద్, కర్నూలు వంటి నగరాల్లోనూ ఇటువంటి డేటా సెంటర్లు ఏర్పాటయ్యే రోజు ఎంతో దూరంలో లేదని అంచనా వేశారు. కానీ సాంకేతిక రంగంలో వస్తున్న అనూహ్య మార్పులతో ఈ అంచనాలు తలకిందులు అయ్యాయి. ఏఐ విస్తరణ, ఇతర సాంకేతిక ఆవిష్కరణలతో భారీస్థాయి డేటా సెంటర్లకే గిరాకీ లభిస్తోంది. దీంతో ముంబయి, హైదరాబాద్, చెన్నై నగరాల్లో ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్లు, టెక్నాలజీ కంపెనీల అవసరాలకు అనుగుణంగా భారీస్థాయి డేటా సెంటర్లు విస్తరిస్తున్నాయి.

**విదేశీ దిగ్గజాల హవా..**

మన దేశానికి చెందిన సంస్థలతో పాటు విదేశాలకు చెందిన టెక్ దిగ్గజాలు ఇక్కడ భారీ స్థాయిలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయటానికి సిద్ధపడుతున్నాయి. విశాఖపట్నంలో గూగుల్ 6 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న విషయం విదితమే. ఈ విభాగంలో ఇతర సంస్థలను సైతం ఆకర్షించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. క్లౌడ్, ఏఐ మౌలిక వసతుల కోసం 3 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ కొంతకాలం క్రితం వెల్లడించింది. 'చాట్‌జీపీటీ'ని రూపొందించిన ఓపెన్‌ఏఐ అనే సంస్థ మన దేశంలో 1 గిగావాట్ సామర్థ్యం కల అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల ప్రకటించింది.



# సరికొత్త బ్రిక్స్‌టన్ బైక్: దీని గురించి తెలుసా?

బ్రిక్స్‌టన్ మోటార్ సైకిల్స్.. తన మొట్టమొదటి మిడ్-కెపాసిటీ అడ్వెంచర్ మోటార్ సైకిల్ అయిన 'స్టోర్ 500'(స్టార్మ్ 500)ను ఆస్ట్రియాలోని తన ప్రధాన కార్యాలయంలో అధికారికంగా ఆవిష్కరించింది. ఈ బైక్ కోసం ప్రీ-బుకింగ్‌లు డిసెంబర్ 2025లో ప్రారంభమవుతాయి. ఆ తరువాత డెలివరీ ఎప్పుడనే విషయాన్ని సంస్థ వెల్లడించనుంది. ముందుగా బుక్ చేసుకున్నవారికి.. ముందుగా డెలివరీలు జరుగుతాయని సంస్థ వెల్లడించింది. బ్రిక్స్‌టన్ స్టోర్ 500 బైక్.. 486 సీసీ లిక్విడ్-కూల్డ్, ప్యారలల్-ట్విన్ ఇంజిన్ ద్వారా 8500 ఆర్పీఎం వద్ద 47.6 బీహెచ్పీ పవర్, 6750 ఆర్పీఎం వద్ద, 43 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో లభిస్తుంది. ఈ బైక్ యూఎస్డీ ఫ్రంట్ ఫోర్క్, సెంట్రల్ రియర్ మోనోషాక్ వంటి సస్పెన్షన్ సెటప్ పొందుతుంది. డ్యూయల్ ఛానల్ ఏబీఎస్‌తో డిస్క్ బ్రేక్‌లు ఈ బైకులో ఉంటాయి. ఫీచర్స్ విషయానికి వస్తే.. కనెక్టివిటీ ఎంపికలతో కూడిన 5 ఇంచెస్ టీఎఫ్‌టీ డిస్‌ప్లే, ఎల్ఈడీ డీఆర్ఎల్ %డ% ఇండికేటర్స్, ఇంటర్నల్ ఫాగ్ ల్యాంప్స్, యూఎస్బీ ఛార్జింగ్ పోర్ట్ మొదలైనవి ఈ బైకులో ఉన్నాయి. అయితే కంపెనీ ఈ బైకుని ఇండియన్ మార్కెట్లో లాంచ్ చేస్తుందా?, లేదా అనేది వెల్లడించలేదు.

# టాలీవుడ్ డెబ్యూకి బాలీవుడ్ బ్యూటీస్ రెడీ

టాలీవుడ్‌లోకి బాలీవుడ్ కొత్తందాలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే యుఫోరియాతో టీటౌన్ ఎంట్రీ తీసుకుంది సారా అర్జున్. చైల్డ్ ఆర్టిస్టుగా పరిచయమైన ఈ అమ్మాయి.. ధురంధర్‌తో పూర్తిగా హీరోయిన్ మెటీరియల్‌గా మారింది. ఈ సినిమా కన్నా ముందే యుఫోరియాకు కమిటైన ఈ యంగ్ బ్యూటీ.. ఇందులో మైనర్ గర్ల్‌గా కనిపించింది. గత ఏడాది బాలీవుడ్ తెరంగేట్రం చేసిన స్టార్ కిడ్ రాషా తడానీ.



ఆజాద్ మూవీతో అడుగుపెట్టిన రవీనా తనయ.. ఆ బొమ్మ ఫ్లాపైనా వూయమ్మ అంటూ యూత్‌ను కట్టిపడేసింది. నెక్ట్స్ సౌత్ బిగ్గెస్ట్ ఇండస్ట్రీలోకి లాంచ్ అవుతోంది భామ. మహేష్ బాబు బ్రదర్ రమేష్ తనయుడు జయకృష్ణ హీరోగా ఇంట్రడ్యూస్ అవుతోన్న శ్రీనివాస మంగాపురంలో మంగాగా కనిపించబోతుంది రాషా. ఈ నట వారసుల్ని తెరకు పరిచయం చేయబోతున్నాడు అజయ్ భూపతి. లపతా లేడీస్‌తో పాపులారిటీ తెచ్చుకున్న బాలీవుడ్ న్యూ టాలెంట్ గర్ల్ నితాన్షీ గోయల్ టాలీవుడ్ గడ్డపై అడుగుపెట్టబోతుంది. అయితే ఈమె థియేటర్స్ ఆడియన్స్ కాకుండా ఓటీటీతో హాయ్ చెప్పబోతుంది. ఆనంద్ దేవరకొండతో తక్షకుడు అనే మూవీలో నటిస్తోంది నితాన్షీ. తర్వలో నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతుంది ఈ మూవీ. ఈ బాలీవుడ్ ముద్దుగుమ్మలో టాలీవుడ్ ఆడియన్స్‌కు చేరవయ్యేది ఎవరో..? లెట్స్ సీ





# వెంకటేష్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. గురూజీ సినిమాపై క్రేజీ రూమర్!






ప్రేక్షకుల మదిలో ఎప్పుడూ కొన్ని చిత్రాలు అలా మెదులుతూనే ఉంటాయి.. అలాంటి సినిమాలో 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి క్లాసిక్ సినిమాలు ముందు వరుసలో ఉంటాయంటే అతిశయోక్తికాదు. ఈ సినిమాలకు త్రివిక్రమ్ స్టోరీ రైటర్‌గా పని చేసిన విషయం తెలిసిందే. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' లాంటి అందరినీ అలరించిన సినిమాల తర్వాత విక్టరీ వెంకటేష్ హీరోగా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్టర్‌గా వస్తున్న చిత్రం 'ఆదర్శకుటుంబం' (ఏశీబంవ చీశీ. 47). ఈ సినిమాపై ప్రేక్షకులల్లో మంచి హైప్ ఉంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమాల ప్రభావం, వెంకీ మార్క్ కామెడీ టైమింగ్, గురూజీ అదిరిపోయే డైలాగ్స్ కోసం, ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.



ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సుమారు 100 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తుందని సినీ సర్కిల్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ చిత్రంలో వెంకీ మామా సరసన శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం గురించి ఏ అప్డేట్స్ వచ్చిన సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. తాజాగా ఈ చిత్రం గురించి ఒక క్రేజీ రూమర్స్ జోరుగా ప్రచారం అవుతుంది. ఇంతకీ ఆ రూమర్ ఏంటంటే.. ఈ సినిమా సెకండ్ హాఫ్‌లో ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు ఫుల్ ఎమోషనల్ సీక్వెన్సెస్ ఉంటాయని సమాచారం. వాటికి తగ్గట్టుగా సెకండ్ హాఫ్‌లో వెంకీ మామా పాత్రపై ఓ ఫ్లాష్ బ్యాక్ ను ప్లాన్ చేశారని టాక్ నడుస్తుంది. ఈ ఫ్లాష్ బ్యాక్‌ను షూట్ చేయడానికి ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోలో భారీ ఇంటి సెట్ వేస్తున్నారని సమాచారం. ఈ భారీ సెట్ లో కీలకమైన సన్నివేశాలను షూట్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతుంది. మధ్యతరగతి కుటుంబ నేపథ్యంలో సాగే ఈ చిత్రం 2026 వేసవి కానుకగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# విజయ్ రష్మిక పెళ్లి ముహూర్తం ఫిక్స్.. వెడ్డింగ్ కార్డ్ వైరల్!

టాలీవుడ్ సెన్సేషనల్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పెళ్లి గురించి గత కొన్నాళ్లుగా వరుస వార్తలు వైరల్ అవుతున్నా విషయం తెలిసిందే. అయితే ఈ సారి ఏకంగా వారి వివాహ నిశ్చయ తాంబూలాల ఆహ్వాన పత్రిక (ఔవసఎఱఅస్త్ర ×అజఱ్ఖ్ఱశీఅ) ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వెడ్డింగ్ కార్డ్ ప్రకారం, వీరిద్దరి వివాహం ఫిబ్రవరి 26, 2026న అత్యంత సన్నిహితుల సమక్షంలో ఒక ప్రైవేట్ వేడుకగా జరగనుందట. ఆ తర్వాత సినీ రాజకీయ ప్రముఖుల కోసం మార్చి 04, 2026 (బుధవారం) సాయంత్రం 7 గంటల నుండి హైదరాబాద్‌లోని ప్రఖ్యాత తాజ్ కృష్ణ (ఖ్రయ ఖతీఱంష్ట్రఱు) హోటల్‌లో గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ ఏర్పాటు చేశారట. విజయ్ దేవరకొండ తన పేరు మీద (రష్మిక తరపున కూడా) ఈ ఆహ్వాన పత్రికను పంపిస్తూ, తమ కొత్త జీవిత ప్రయాణానికి అందరి ఆశీస్సులు కావాలని కోరుకున్నారు. ఇప్పటికే ఈ వేడుకకు సంబంధించి విజయ్ స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానించిన ఫోటోలు బయటకు రావడం, ఇప్పుడు ఈ వెడ్డింగ్ కార్డ్ కూడా లీక్ అవ్వడంతో వీరి పెళ్లి వార్త అధికారికంగా ధృవీకరించబడినట్లయింది.




# రాజ్‌కమల్ ఫిల్మ్స్ నుంచి మరో సెన్సేషన్..

తమిళ ప్రేక్షకుల మనసుల్లో స్టార్ హీరోగా స్థానం సంపాదించుకున్న నటుడు శివకార్తికేయన్. ఆయన తాజా తన 26వ చిత్రానికి సంబంధించిన అధికారిక టైటిల్ ప్రకటించాడు. ఇంతకీ శివకార్తికేయన్ కొత్త సినిమా టైటిల్ ఏంటో తెలుసా.. 'సెయోన్' ఈ చిత్రాన్ని భక్తి, ఫాంటసీ, రూరల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ (=ఖఖీX) బ్యానర్‌పై కమల్ హాసన్ నిర్మాస్తున్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'అమరన్' సినిమా ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో తెలిసిందే. తాజా మళ్లీ వీరి కాంబోలో మరొక సినిమా వస్తుండటంతో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 'వీరం ఉండు వెట్రి ఉండు' అనే తాగ్‌లైన్‌తో రిలీజ్ అయిన ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్లలో శివకార్తికేయన్ రఫ్ అండ్ టఫ్ లుక్‌లో, మయూరం (పీకాక్) ఆభరణాలు, సాంప్రదాయ ఆయుధంతో వీరుడిలా కనిపిస్తున్నాడు. ఈ లుక్ భక్తిని, మాస్ ఎనర్జీని ఒకేసారి చూపిస్తుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు. రేపు ఉదయం (ఫిబ్రవరి 17 ఉదయం 10 గంటలకు) నిర్వహించనున్న స్పెషల్ ఈవెంట్‌లో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డ్స్ తెలిసే ఛాన్స్ ఉంది.

